






# మహిమ శబ్దం

...శబ్దము వచ్చిన తరువాత యేసు మాత్రమే అగపడెను - లూకా 9:36

ఆధ్యాత్మిక వారపత్రిక

RNI No. APTEL/2007/20130
Postal Regd. No. H/RMY/61/2023-25
Despatch Head Post Office, RJY

Post Box No.3, SriRamNagar Post, RJY-5

www.mahimasabdam.com
mahimasabdam.tv@gmail.com

సంపుటి : 20 సంచిక : 47 ఎడిటర్ : జి.ఎన్.రావు, 9390209376 శుక్రవారం, ఫిబ్రవరి 07 - 13, 2025 వెల : నెలలో పక్షమునకు రూ. 25/- పేజీలు : 12




## దీపము

"నా "దీపము" వెలిగించు వాడవు నీవే - నా దేవుడైన యెహోవా చీకటిని నాకు వెలుగుగా చేయును" (కీర్తనలు 18:28).

పరిశుద్ధ గ్రంథమైన బైబిలులో అనేక రకములైన దీపములు గూర్చి వ్రాయబడినవి. ఒక్కొక్కదీపము ప్రత్యేక వర్తమానము కల్గియున్నది. ఆ దీపము ఏ విధముగా ప్రకాశించి వాటి ద్వారా దేవుడుమనకనుగ్రహించు హెచ్చరికలు క్రైస్తవ ఆత్మీయ జీవితములో ఏ విధంగా ఫలవంత జీవితము పొందగలమో మొదలగునవి అనేక అంశములు దేవుడు మనకొరకు పొందుపరచియున్నాడు. యేసు ప్రభువు వారి దీవెనలు, ఆశీర్వాదములు మనస్వంత జీవితములో, కుటుంబ జీవితములో, సంఘ జీవితములో ఏ విధముగా పొందగలమో మనము పరిశుద్ధ గ్రంథము ద్వారా దీపమును గురించి నేర్చుకొందము.

**1. ఆరిపోని దీపము (సామెతలు 31:18) :**

రాత్రివేళ ఆమె "దీపము" ఆరిపోదు ప్రపంచమంతటిలోనున్న పరిశుద్ధ జీవితము జీవించుచున్న స్త్రీలు (సహోదరీల)కు ఇది ప్రత్యేకమైన వర్తమానము. ఇటువంటి ఆరిపోనిదీపము కల్గినటువంటి బిడ్డలు, భాగస్వాములు, దేవునిచేత కృపపొందినవారుగా ఎంచబడెదరు. ఎవరి దీపము ఆరిపోనిదీపము కల్గినటువంటి బిడ్డలు, భాగస్వాములు, దేవునిచేత కృప పొందినవారుగా ఎంచబడెదరు. ఎవరి దీపము ఆరిపోదు ? ఎందుకు ఆరిపోదు? కారణము ఆమె గుణవంతురాలు. ఆమె ముత్యముకంటె అమూల్యమైనది. అట్టి గుణములు కల్గినటువంటి స్త్రీ దీపము ఆరిపోదు (సామెతలు 31:10).

1. అటువంటి స్త్రీ భర్త, ఆమె యందు నమ్మికయుంచును (సామెతలు 31:11). భార్యభర్తలు ఒకరినొకరు సహించి, హెచ్చించుకొని ఆదరించుకొనవలెను. ఈమె గుణవంతురాలు (తరువాయి 2వ పేజీలో)



## బైబిల్లోని నాలుగు రకాలైన ప్రేమలు

బైబిల్‌లో నాలుగు రకాలైన ప్రేమల గురించి వ్రాయబడింది.

1. స్టోర్జ్ ప్రేమ
(కుటుంబసభ్యుల మధ్య ప్రేమ)
2. ఫిలియా ప్రేమ
(స్నేహితుల మధ్య ప్రేమ)
3. ఎరోస్ ప్రేమ
(భార్యా భర్తల మధ్య ప్రేమ)
4. అగాపే ప్రేమ
(దేవుని ప్రేమ లేక షరతులు లేని ప్రేమ)

**1. కుటుంబం మధ్య ప్రేమ (స్టోర్జ్ ప్రేమ) :**

కుటుంబసభ్యుల మధ్య ఉండే ప్రేమను స్టోర్జ్ / కుటుంబ ప్రేమ అంటారు. తల్లిదండ్రులు, పిల్లల మధ్య సోదరులు మరియు సోదరీమణుల మీద సహజంగా అభివృద్ధి చెందే ఆప్యాయతా బంధాన్ని కుటుంబ ప్రేమఅంటాము. బైబిల్ నుండి కొన్ని ఉదాహరణలు.

**1. నోవహు కుటుంబం :**

నోవహు తన భార్య, కుమారులు, కోడళ్ళు కుటుంబ ప్రేమను కలిగి ఉండుట వలన నోవహు ద్వారా దేవుని మాటలు విని దాని ప్రకారం చేయుట వలన జలప్రళయం నుండి తప్పించబడ్డారు.

**2. మేరీ, మార్త మరియు లాజరు కుటుంబం :**

మేరీ మార్తలు సోదరీమణులు, లాజరు వారి సహోదరుడు. కుటుంబ ప్రేమ కలిగి ఉండుట వలన లాజరు చనిపోయినప్పుడు మేరీ మార్తలు యేసుక్రీస్తును పిలుచుకుని తన సోదరున్ని బ్రతికించుకున్నారు. కుటుంబ ప్రేమకు ఇంకా యాకోబు కుటుంబం, యెహోషువ కుటుంబాలు ఉదాహరణగా చెప్పవచ్చు.

క్రైస్తవులు దేవుని కుటుంబసభ్యులు. భౌతికమైన బంధాల కంటే ఆత్మ సంబంధమైన బంధముల ద్వారా విశ్వాసులు ఒకనికొకరు తమ జీవితాలకు ముడిపడి ఉంటాయి. విశ్వాసులు యేసుక్రీస్తు పరిశుద్ధ రక్తంలో సంబంధాన్ని కల్గి ఉంటారు కనుక విశ్వాసులు క్రీస్తులో సహోదరులు, సోదరీమణులుగా పిలువబడతారు. కుటుంబ ప్రేమతో దేవుని కుటుంబంలో ఒకరికొకరు కుటుంబ ప్రేమను కలిగి ఉండాలని దేవుడు కోరుకుంటున్నాడు.

**2. స్నేహితుల మధ్య ప్రేమ, సహోదర ప్రేమ (ఫిలియో లేక ఫిలియా ప్రేమ) :**

స్నేహితుల మధ్య సన్నిహిత ప్రేమను ఫిలియో ప్రేమ అంటారు. మంచి మిత్రుల మధ్య భావోద్వేగ ప్రేమ, సహోదర ప్రేమ, మానవ ప్రేమ, ఆప్యాయత, సన్నిహిత సంబంధం ఫిలియో ప్రేమలో ముఖ్య లక్షణాలు. క్రైస్తవ విశ్వాసులు ఒకరికొకరు ప్రేమించుకొన బద్ధులై ఉన్నారు.

మనుష్యుల భాషలతోను దేవదూతల భాషలతోను నేను మాటలాడినను, ప్రేమలేని వాడనైతే మ్రోగెడు కంచును గణగణలాడు తాళమునై యుందును. ప్రవచించు కృపావరము కలిగి మర్మములన్నియు జ్ఞానమంతయు ఎరిగిన వాడనైనను, కొండలను పెకలింపగల పరిపూర్ణ విశ్వాసము గలవాడనైనను, ప్రేమ లేని వాడనైతే నేను వ్యర్థుడను. బీదల పోషణ కొరకు నా ఆస్తి అంతయు ఇచ్చినను, కాల్చబడుటకు నా శరీరమును అప్పగించినను, ప్రేమ లేనివాడనైతే నాకు ప్రయోజనమేమియు లేదు. ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును ప్రేమ మత్సరపడదు, ప్రేమ డంబముగా ప్రవర్తింపదు, అది ఉప్పొంగదు. అమర్యాదగా నడువదు; స్వప్రయోజనమును విచారించు కొనదు; త్వరగా కోపపడదు; అపకారమును మనస్సులో ఉంచుకొనదు. దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమునందు సంతోషించును. అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును. ప్రేమ శాశ్వత కాలముండును. ప్రవచనములైనను నిరర్థకములగును; భాషలైనను నిలిచిపోవును; జ్ఞానమైనను నిరర్థకమగును (1కొరింథీ 13:1-8). కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును, వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే (1కొరింథీ 13:13).

సహోదర ప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగము గలవారై, ఘనత విషయములో ఒకని నొకడు గొప్పగా ఎంచుకొనుడి (రోమా 12:10). విశ్వాసులను ఐక్యం చేసే సహోదర ప్రేమ అనే భావన క్రైస్తవులకు ప్రత్యేకమైనది. క్రీస్తు అనుచరులు సహోదర ప్రేమ లేక ఫిలియా ప్రేమ వలన గుర్తింపబడతారు. (తరువాయి 8వ పేజీలో)

## భక్తి, సేవ, ఆశీర్వాద జీవితానికి శ్రీమతి డా॥జె.ప్రమీలా సెల్వరాజ్ గారు ఆదర్శం



శ్రీమతి డా॥జె.ప్రమీలా సెల్వరాజ్ గారు

శ్రీమతి **డా.జె.ప్రమీలా సెల్వరాజ్** గారు 1947 ఆగస్టు 15న గుంటూరు జిల్లా రైల్ పేటలో జన్మించారు. ఆమె తల్లిదండ్రులు రామిశెట్టి పానకాలరావు, వీరమ్మ, ఎనిమిది మంది సంతానంలో రెండో కుమార్తెగా జన్మించిన ఆమె చిన్నతనం నుంచే దైవభక్తి, ప్రార్థనల పట్ల ఆసక్తి కనబర్చారు. బైబిలు మిషను స్థాపకులు ఫాదర్ ఎం. దేవదాస్ అయ్యగారి ప్రభావంతో ఆత్మీయ మార్గంలో ముందుకు సాగారు.

గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో బి.ఎస్.సి డిగ్రీ పూర్తి చేశారు. ఆమె, బైబిల్ మిషన్ 7వ అధ్యక్షులు రెవ.జె. జాన్ సెల్వరాజ్ గారిని వివాహం చేసుకున్నారు. వారి కుటుంబం పూర్తిగా దైవ సేవకు అంకితమైంది. ఈ దంపతులకు రెవ.జె.శామ్యేల్ కిరణ్ మరియు జె.మేరీ అనిలా జబకాంతి అనే ఇద్దరు సంతానం.

శ్రీమతి డా.జె.ప్రమీలా సెల్వరాజ్ అమ్మగారు బైబిలు మిషను, గుంటూరు, బేతేలు గృహము ప్రధాన కేంద్రంగా దేశవ్యాప్తంగా అనేక మంది విశ్వాసుల ప్రేమలను పొంది, బైబిల్ మిషన్ యొక్క స్త్రీల సభలను 38 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సెప్టెంబరు నెలలో సమర్థవంతంగా నడిపారు మరియు ఆమె 1987లో ఏర్పాటుచేసిన రెండో శనివారం ఉపవాస ప్రార్థనలు వేలాదిమందికి ఆశీర్వాదకరంగా మారాయి. దేశవ్యాప్తంగా అనేక మంది భక్తులు కాకాని స్వస్థిశాలకు వచ్చి, దైవదీవెనలు పొందుకొనుచున్నారు. అంతేకాక లక్షల మందికి ఉచిత భోజనం కూడా వడ్డించుచున్నారు. పెదకాకాని తోటలో ప్రతి సోమవారం స్వస్థత ప్రార్థనలు నిర్వహిస్తూ, వ్యాధి, బాధలలో ఉన్నవారికి ఓదార్పు నిస్తూ, ధైర్య పరుస్తూ ఎందరో విశ్వాసులకు ఆత్మీయ మార్గదర్శిగా నిలిచారు. భక్తులందరూ అమెను ప్రేమగా ప్రమీలమ్మగారు అని పిలుచుకుంటారు.

తన చిన్నతనంలోనే క్రైస్తవ భక్తి గీతాలను నేర్చుకొని, దేవుని సువార్త ప్రచారంలో పాల్గొన్నారు. ఆంధ్రక్రైస్తవ కీర్తనలు, తెలుగు క్రైస్తవ కీర్తనలు ఆలపించడంతోపాటు, సంగీత సహకారంతో తొలిగా క్యాసెట్లు రికార్డు చేశారు. ఆమె ఆలపించిన గీతాలు ఎంతోమందికి ఆత్మీయ శాంతిని అందించాయి.

దేశ, విదేశాల్లో అనేక క్రైస్తవ కార్యక్రమాలలో పాల్గొని, దేవుని ప్రేమను పంచారు. బైబిల్ మిషన్ స్త్రీల సభల కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, అనేక మందికి మార్గనిర్దేశం చేశారు. తన జీవితమంతా దేవునికి అంకితమిచ్చి, నిస్వార్థ సేవలు అందించారు.

ఆమె జీవిత ప్రయాణం ఎంతో మందికి ఆదర్శప్రాయమైనది. దైవ సేవలో చూపిన నిబద్ధత, క్రమ-శిక్షణ, ఆత్మీయ చైతన్యం ఆమెను ప్రత్యేక వ్యక్తిత్వంగా నిలిపాయి. బైబిల్ మిషన్ కుటుంబసభ్యులకు, అనుచరులకు ఆమె అందించిన మార్గదర్శనం చిరస్థాయిగా నిలిచిపోతుంది.

బైబిలు మిషను ప్రెసిడెంట్ రెవ.జె.శామ్యేల్ కిరణ్ గారి అమ్మగారు శ్రీమతి డా॥జె.ప్రమీలా సెల్వరాజ్ గారు ఈ నెల 3వ తేదీన మహిమలోనికి చేరుకున్నారు. ఆమె జీవితానికి నివాళిగా, రేపు శుక్రవారం జ్ఞాపకార్థ ప్రార్థన కూటము నిర్వహించనున్నట్లు బైబిల్ మిషన్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైబిల్ మిషన్ విశ్వాసులు, కుటుంబ సభ్యులు, ఆత్మీయ బంధువులు పాల్గొననున్నారు.

ప్రతి ఒక్కరూ హాజరై దేవుని ఆశీర్వాదాలు పొందాలని బైబిల్ మిషన్ అధికారులు కోరారు.

బైబిలు మిషనుకు సెక్రటరీ
రెవ.కె.**ప్రశాంత్ కుమార్** గారు (రాజమండ్రి) తెలియజేశారు.




**(1వ పేజీ తరువాయి)** కాబట్టి స్త్రీకి శిరస్సు పురుషుడనియు, పురుషునికి శిరస్సు క్రీస్తుని ఆమె బాగుగా యెరుగును.

2. "ఆమె రాబోవు కాల విషయమై నిర్భయముగా నుండును" (సామెతలు 31:25). మన దేవుడు భూత వర్తమాన భవిష్యత్తులో ఏకరీతిగా నున్న దేవుడనియు, నిన్న, నేడు, రేపు మార్పులేని దేవుడని తన భవిష్యత్తు ఆ నిజమైన దేవునికి అప్పగించుటవలన ఆమె నిర్భయముగా నుండును. దేవుడు ఆశీర్వదించి యిచ్చిన తన బిడ్డలను ప్రియమైన ప్రభువు చేతులకు ప్రార్థన ద్వారా అప్పగించును. దేవునియందు బలమైన విశ్వాసము కల్గియుండుట వలన ఈ ఆరిపోని దీపము ఏ విషయములో భయపడదు. కలత చెందదు.

3. ఈ ఆరిపోని దీపము గుణవతి కాబట్టి "జ్ఞానము కల్గి తన నోరు తెరచును. కృపగల ఉపదేశము బోధించును" (సామెతలు 31:26).

సర్వశక్తిగల ప్రభువునకు ప్రార్థన చేసి ఆలోచించి, ఆరాధించి తాను ప్రేమంచిన ప్రభువునకు సంబంధము లేని ఏ విషయము ఆమె మాట్లాడదు. నాలుక అగ్నియే (యాకోబు 3:6). మరణకరమైన విషముతోనిండినది. అటువంటి విషముతో నిండిన నాలుకను స్వాధీనపరచుకొనును. జ్ఞానము కల్గిన స్త్రీ ఎవరనగా దేవుని యందు భయభక్తులు కల్గిన స్త్రీ. ఈ ఆరిపోనిదీపము తల్లిగా, భార్యగా, ఆదరణ కల్గినదిగా దేవుని ప్రేమ కల్గినదిగా, తన కుటుంబములో బోధకురాలిగా, మాదిరికరమైన ప్రేమించే తల్లిగా, శిక్షించి సరిదిద్దుకొనే తల్లిగా, భర్తకు విధేయత కల్గి జ్ఞానవంతురాలైన భార్యగా నుండును.

4. ఈమె గుణవతియైన స్త్రీ కాబట్టి, దేవుని సన్నిధిలో భయభక్తులుకల్గి తన తలమీద ముసుగు వేసికొనును. తనతలను ఎటువంటి పరిస్థితిలో అవమానవపరచదు (1కొరింధీ 11:5).

5. "ఆమె భర్త లాభప్రాప్తికి వెలితిలేకుండా, తాను బ్రతుకుదినములన్నియు మేలుచేయును. కీడుతలపెట్టదు" (సామెతలు 31:11,12).

ఆమె భర్త ఆమెయందు నమ్మకము యుంచుట వలన ఎల్లవేళల ఆయన లాభప్రాప్తికి చేదోడువాదోడుగా నుండి, ఎల్లప్పుడు మేలు చేయు నలహాలు ఇచ్చును. ఈ ఆరిపోని దీపము జ్ఞానవంతురాలుగా నుండి చిన్న అంతస్తు నుండి పైకి ఎదగగలదు. "ఆపై తన బిడ్డల నడతలను బాగుగా కనిపెట్టగలదు" (సామెతలు 31:27). కనుక బిడ్డలను భక్తి శ్రద్ధలతో పెంచి, బిడ్డలకు పని చేయుటకు నేర్పించి వారు క్షేమముగా వృద్ధి పొందుటకు నేర్పించును.

6. "ఆమె చీకటితోనే లేచి, తన యింటివారికి భోజనము సిద్ధపరచును" (సామెతలు 31:15). ఈ ఆరిపోని దీపము పెందలకడనే లేచి తన యింటి వారికి శరీరాహారముతో పాటూ ఆత్మీయ ఆహారము సిద్దము చేయ కల్గియుండును. దేవుని గ్రంథము పఠించి తన కుటుంబమును సరిదిద్దుటకు సిద్ధపడియుండును. అందుచేతనే ఆమె కుమారులు లేక కుమార్తెలు "ఆమె ధన్యురాలందురు" (సామెతలు 31:28).

7. ఈ ఆరిపోని దీపము "తనయింటివారందరికి రక్తవర్ణ వస్త్రములు ధరింపచేయును" (సామెతలు 31:21). యేసు ప్రభువు వారు ఆ సిలువలో ప్రశస్తరక్తము చిందించి, అనుగ్రహించిన ఇంతగొప్ప రక్షణకు భాగ్యము పొందుటకు అన్ని విధములుగా శ్రద్ధ చూపును. యెడతెగక ప్రార్థన చేయును. ప్రార్థనకు జవాబు పొందును. అపో.కా. 16:31 వ్రాయబడినట్లుగా "ప్రభు యేసునందు విశ్వాసముంచుము. నీవును నీ యింటివారందరు రక్షణ పొందుదురు"

ఇట్టి సుగుణము కల్గినటువంటి స్త్రీ కాబట్టి ఆమె కుమారులు లేక కుమార్తెలు ఆమెను ధన్యురాలందురు. అందువలననే ఆమె పెనిమిటీ ఆమెయందు నమ్మికయుంచును. కాబట్టి యెహోవాయందు భయభక్తులు కల్గిన ఈ ఆరిపోనిదీపము (స్త్రీ) కొనియాడబడును (సామెతలు 31:30).

ఆమె దీపము ఎప్పటికి ప్రజ్వలించును కాని ఆరిపోదు. ఇటువంటి శ్రేష్టమైన గుణములు కల్గిన స్త్రీగా నుండుటకు మన ప్రభువు మనకు సహాయము చేయును గాక. ఇటువంటి స్త్రీలు మన సంఘమునకు ఎంతో అవసరము. వారి ద్వారా దేవుడు గొప్ప కార్యములు చేయగలడు.

**2. ఆరిపోయిన దీపము (మత్తయి 25:8) :**

ఈ వచనములో పరలోక రాజ్యము పెండ్లి విందును సిద్ధపరచి, పెండ్లికుమారుని (యేసుప్రభువు) కొరకు ఎదురుచూచువారిని పోలియున్నది. ఇందులో 'రెండు గుంపులు' వారుగానున్నారు. 5గురు బుద్ధిగల కన్యకలు, 5గురు బుద్ధిలేని కన్యకలు వీరందరు యేసు ప్రభువు కొరకు ఆసక్తితో ఎందురుచూచినవారే వారి ఉద్దేశ్యము మంచిదే. దేవుని విషయములో శ్రద్ధ కల్గినట్టుగా కనబడవచ్చును. ఈ లోకమును నమ్మించవచ్చును. అయితే "దేవుని మోసము చేయలేము"

బుద్ధిగల 5 కన్యకలు తమ దివిటీలతో కూడ నూనె తీసి కొనిపోయిరి. అయితే బుద్ధిలేనివారు తమ దివిటీలు పట్టుకున్నారు. కాని నిర్లక్ష్యముగా తమ దివిటీలు వెలుగించుటకు అవసరమైన నూనె తీసుకొనిపోలేదు. అందరు నిద్రపోయినారు. అర్ధరాత్రివేళ ఇదిగో పెండ్లి కుమారుడు ఎదుర్కొనుడి అనే కేక వినబడెను (ఆర్భాటముతోను ప్రధాన దూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును (1థెస్స 4:16). బుద్ధి కల్గినవారు అన్ని విధములుగా సిద్ధపడియున్నారు కాబట్టి పెండ్లి విందుకు లోపలికిపోయిరి. బుద్ధిలేని కన్యకలు నూనెతో సిద్ధపడకపోయిరి కాబట్టి లోపలికి వెళ్ళలేకపోయిరి. ఎంత వేడుకొనినప్పటికి తలుపు తీయబడలేదు. మిమ్మునెరుగనని నిశ్చయముగా చెప్పవవలసి వచ్చినది (మీ దీవములు వెలుగుచుండనియ్యుడి, ప్రభువు తట్టగానే తలుపు (హృదయద్వారము) తీయుటకు ఎదురుచూడవలెను (లూకా 12:35,36)). నూనె పరిశుద్ధాత్మకు గురుతు. కన్యకలు పరిశుద్ధ జీవితము జీవించువారికి సాదృశ్యముగా గమనించగలము. బుద్ధి కల్గినవారు తమ హృదయములో ప్రభువును స్వీకరించి ఎల్లప్పుడు సిద్ధముగానున్నారు కాబట్టి పెండ్లికుమారుని (యేసుప్రభువును) ఎదుర్కొనుటకు అర్హత పొందిరి. లోకము దృష్టిలో నీతిమంతులమని, మంచి వారమని, ప్రార్థనా పరులమని అనిపించుకున్నప్పటికి పరిశుద్ధాత్మ (నూనె) దేవుని హృదయములో స్వీకరించనియెడల మన జీవితములు వెలిగించబడవు. ఆయన రెండవ రాకడలో ఎత్తబడే గుంపులో మనముండకపోవచ్చును. నటించే జీవితము మార్చుకొనుట ఎంతో శ్రేష్ఠమైనది. లోకము దృష్టిలో జ్ఞానము కల బుద్ధిమంతులుగా కనిపించవచ్చును. అయితే దేవుని దృష్టిలో బుద్ధిలేని కన్యకలవలెసిద్ధపాటు కల్గియుండకపోవుట ఎంతో భయంకరము. అటువంటి బుద్ధిలేని కన్యకలవలె ఆరిపోయిన దీపములుగా వుండకుండా, వెలుగిచ్చు దీపములుగా, ఆయన రాకడలో ఎత్తబడే గుంపులో వుండునట్లు ప్రభువు మనకు సహాయము చేయునుగాక (కావున ఏ దినమున మీ ప్రభువు వచ్చునో మీకు తెలియదు కనుక మెలకువగా నుండుడి (మత్తయి 24:42)).

**3. దూషించే దీపము (సామెతలు 20:20) :**

ఇది భయంకరమైన దీపము. ఇటువంటి దీపము కోవలో ఎవరు చేరకూడదని దేవుడు మనలందరిని హెచ్చరించుచున్నాడు. "తమ తండ్రినైనను, తల్లినైనను దూషించువాని దీపము కారు చీకటిలో ఆరిపోవును" (సామెతలు 20:20) ఇప్పుడున్న దినములలో కొందరు తమ తల్లిదండ్రులను దూషించుట లేక మాట వినకపోవుట (లేక) ఏ మాత్రమును లెక్కచేయకుండా వుండుట మనము గమనించగలము. అటువంటి వారి దీపము కారు చీకటిలో ఆరిపోకుండా వుండవలెనంటె పది ఆజ్ఞలలో శ్రేష్టమైన ఆజ్ఞను పాటించుట ఎంతో శ్రేష్ఠము. "నీ దేవుడైన యెహోవా నీకనుగ్రహించు దేశములో (లేక నీవున్న స్థలములో) నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తండ్రిని తల్లిని సన్మానించుము (నిర్గమ 20:12). కావున మన స్వంత జీవితములో, కుటుంబ జీవితములో, సంఘ జీవితములో ఆశీర్వాదములు, దీవెనలు రావలెననిన మన తల్లిదండ్రులను దేవుని ఆజ్ఞ ప్రకారము సన్మానించవలెను. నీ తలకు సొగసైన మాలికయుండవలెనని, నీ కంఠమునకు హారములుగా వుండునట్లు నీ తండ్రి ఉపదేశము ఆలకింపుము. నీ తల్లి చెప్పు బోధను త్రోసివేయకుము" (సామెతలు 1:8,9). జ్ఞానము గల కుమారుడు, బుద్ధిలేని కుమారుడు ఎలాగు ప్రవర్తించెదరో సామెతలు 10:1లో వ్రాయబడినది. "జ్ఞానము గల కుమారుడు తండ్రిని సంతోషపరచును. బుద్ధిలేని కుమారుడు తన తల్లికి దుఃఖము పుట్టించును".

పరిశుద్ధ గ్రంథమైన బైబిలు ఏది న్యాయము ? ఏది ధర్మము? అని చెప్పుచున్నదంటె ఎఫెసి 6:1,2లో "పిల్లలారా ప్రభువునందు మీ తల్లిదండ్రులకు విధేయులై యుండుడి. ఇది ధర్మమే! బైబిలులో వ్రాయబడిన ప్రకారము ఎవరికి శ్రమ కలుగుననగా." నీవు ఏమి కనుచున్నావని తమ తండ్రితో చెప్పువానికి శ్రమ, నీవు గర్భము ధరించినదేమి అని స్త్రీతో (తల్లితో) చెప్పువానికి శ్రమ" (యెషయా 45:10). కుమారులు (కుమార్తెలు) యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము గర్భఫలము ఆయన యిచ్చు బహుమానము (కీర్తనలు 127:3).

అనేకులమైన మనము మననేత్రములను గూర్చి ప్రత్యేక శ్రద్ధ తీసుకొనుట గమనించగలము. మంచిదే అయితే సామెతలు 30:17లో "తన తండ్రిని అపహసించి, తల్లిమాట విననొల్లని వాని కన్ను, లోయకాకులు పీకును. పక్షిరాజు పిల్లలు దానిని తినును".

ఎంతో భయంకరమైన విషయము. దాని భావమేమనగా యేసుక్రీస్తు యొక్క మహిమ చూడకుండా, ఈ యుగసంబంధమైన దేవత తంత్రగొట్టు, మోసగాడు, అబద్ధికుడు, అనే సాతాను మోసము చేయుట ద్వారా అవిధేయత, అవిశ్వాసమువలన గ్రుడ్డివారుగా చేయబడుచున్నారు (2కొరింథీ 4:4).

సర్వసృష్టికర్త అనగా సర్వసృష్టిని అద్భుతరీతిగా సృష్టించినాడు. 6 దినములలో మొదటి దినము, నీరు, వెలుతురు, చీకటిని సృజించెను. రెండువ దినము ఆకాశము సృజించెను. మూడవదినము భూమి, సముద్రము, ఫలవృక్షములు చేసెను. నాల్గవ దినమున, సూర్యచంద్ర నక్షత్రములను, 5వ దినమున జలచరములు, పక్షులను 6వ దినమున పశువులు, పురుగులు, అడవి జంతువులు, నరుని సృజించెను. అంతగొప్ప దేవుడు సర్వసృష్టికర్త. అద్వితీయుడు, మహోన్నతుడు గొప్ప దేవుడైన యేసు ప్రభువు తన తల్లిదండ్రులకు లోబడినట్లుగా మనము గమనించగలము. "యేసుప్రభువు నజరేతుకు వచ్చి వారికి అనగా తల్లిదండ్రులకు లోబడియుండెను" (లూకా 2:51). లూకా 2:52లో వ్రాయబడిన విధముగా "యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను.

కావున ప్రియమైన దేవుని బిడ్డలారా మనము దూషించె దీపములుగా నుండకుండా, కారు చీకటిలో ఆరిపోయే దీపముగా వుండకుండా; సర్వశక్తిగల యేసు ప్రభువు వారి ఆశీర్వాదములు పొందుటకు అన్ని విషయములలో, మన తల్లిదండ్రులను ఘనపరచి, సన్మానించి, గౌరవించి, లోబడుటకు ప్రభువు మనకు సహాయము చేయునుగాక! - **ప్రభాకర్ వాట్స్**

## ఉపమానం

# క్రీస్తు కోసము

తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుక తీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు? (రోమా 8:32).

స్కాట్లాండ్‌కు చెందిన డానియేల్ క్రాఫోర్డ్ (Daniel Crawford)గారు 1889లో ఆఫ్రికా దేశంలో సేవ చేయుటకు బయలుదేరాడు. అప్పుడు ఆయన వయస్సు 19 సంవత్సరములు. ఆయన తల్లికి ఆయన ఒక్కడే కుమారుడు. క్రాఫోర్డ్ తల్లి అతనికి వీడ్కోలు పలుకుటకు రైల్వేస్టేషన్‌కు వచ్చినప్పుడు ఆమె మిత్రులు "అమ్మా! మీకు ఒక్కగానొక్క కుమారుడైన క్రాఫోర్డ్‌ని సేవకు సమర్పించారు. మీకు బాధగా లేదా?" అని అనగానే ఆమె "దేవుడు కూడ నా నిమిత్తము తన ఒక్కగానొక్క కుమారుడిని సిలువ మరణమునకు అప్పగించారు" అని అన్నది.

22 సంవత్సరములు గడిచే వరకు ఆమె క్రాఫోర్డ్‌ను మరలా చూడలేదు. క్రాఫోర్డ్ గారు విశ్రాంతి లేకుండా దీర్ఘకాలము ఆఫ్రికాలో పని చేసారు. ఆయనకు ఆఫ్రికాలోనే ఒక కుమారుడు జన్మించాడు. సరియైన వైద్య సదుపాయము లేక ఆ కుమారుడు మరణించిననూ క్రాఫోర్డ్ గారు దేవుని పరిచర్య మాని తిరిగి స్కాట్లాండ్ వెళ్లుటకు ఆసక్తి చూపలేదు.

క్రాఫోర్డ్ గారు లోకరీత్యా చదువుకొన్నది చాల స్వల్పమైననూ బైబిల్‌ను లుండా భాషలోనికి తర్జుమా చేసారు. లుండా భాషలో అందరూ ఆయనను "కొంగా వాంటూ" (Konga Vantu) అని పిలిచేవారు. కొంగా వాంటూ అను పదమునకు అనేకులను సమకూర్చు వాడు అని అర్థము. అనారోగ్యము వలన ఎంత బలహీనుడు అయిననూ ఆయన తన పరిచర్య మాత్రము ఆపలేదు.

ఒకసారి బాగా జ్వరము వచ్చినప్పుడు ఒక డాక్టర్ "మీరు స్కాట్లాండ్ వెళ్లి విశ్రాంతి తీసుకొంటే మంచిది. అక్కడే మీరు పూర్తి ఆరోగ్యవంతులు కాగలరు" అన్నాడు. అప్పుడు క్రాఫోర్డ్ గారు "డాక్టర్ గారూ! నేను స్కాట్లాండ్ వెళితే ఎంత కాలము బ్రతుకుతాను?" అని అడిగాడు. ఒక సంవత్సరము పాటు బ్రతుకవచ్చును. కానీ వెళ్లకుండా ఇక్కడే ఉంటే నెల రోజులలో మరణించవచ్చును" అని డాక్టర్ గారు అన్నారు. క్రాఫోర్డ్ గారు "అయితే నేను స్కాట్లాండ్ వెళ్లను. మరణించే వరకు ఇక్కడే ఉండి సువార్త ప్రకటిస్తాను" అన్నారు.

ఈ విషయం విన్నవారికి క్రాఫోర్డ్ గారి మాటలు తెలివి తక్కువ మాటలుగా కనిపించవచ్చును. గాని దేవుని ప్రేమ అట్లు బలవంతము చేయుచున్నదని గ్రహించవలయును. 1926 జూన్ 3వ తేదీన క్రాఫోర్డ్ గారు ఆఫ్రికాలోనే మరణించారు. అప్పుడు ఆయన వయస్సు 56.

**కొసమెరుపు :**

క్రాఫోర్డ్ గారు స్కాట్లాండ్‌కు వచ్చినప్పుడు అతని స్నేహితుని కుమారునితో దేవుని పరిచర్య చేయుటకు సమర్పించుకొనమని ఉద్బోధించారు. ఆ అబ్బాయి "అంకుల్! అదే ఆలోచిస్తున్నాను. సేవకు సమర్పించుకొంటే ఎంత శ్రమ పడాలో" అని ఆలోచిస్తున్నాను. క్రాఫోర్డ్ గారు ఆ అబ్బాయి భుజము మీద చేయి వేసి "సేవకు సమర్పించు కొనక పోతే ఎంత శ్రమ పడాలో అది ఆలోచించు" అని అన్నారు. ఆ అబ్బాయి ఆ మాట విన్న తరువాత తన హృదయంలో నొప్పించబడి సేవకు సమర్పించుకొని ఆఫ్రికాలో క్రాఫోర్డ్ గారితో కలసి పని చేసారు. **- డా॥పి.బి.మనోహర్, 984836363**




మనుష్యులందరి రక్షణ నిమిత్తం ప్రభువైన యేసుక్రీస్తు సిలువపై తన ప్రాణాన్ని అర్పించారన్నది కాదనలేని సత్యం. సిలువనొద్ద మనిషికి పాపక్షమాపణ ఉచితంగా లభిస్తుంది. మానవ చరిత్రలో సిలువ నెత్తుటి పుటగా కనిపించినా విశ్వాస నేత్రాలతో చూసేవారికి అది ఓ విజయకేతనం. పాపశాపాలతో విలవిలలాడుతున్న సమాజాన్ని తన ఉన్నత ప్రేమతో స్థిమితపరిచిన మహనీయుడు క్రీస్తు. కోపతాపాలకు, అనవసర ఉద్రేకాలకు, ఎగసిపడే విద్వేషాలకు సిలువ దగ్గర చోటు లేదు. అంతా ప్రేమే! **- డా॥ జాన్‌వెస్లీ**


దుఃఖమునకు ప్రతిగా ఆనందతైలమును... వారికిచ్చుటకు ఆయన నన్ను పంపియున్నాడు. - యెషయా 61 : 3
బేతెస్థ ప్రార్థన మందిరము
రెవ. డా॥ యస్.వి. రావులన్న
ప్రతి మంగళవారం ఉ॥ 9 గం॥లకు
కాతేరు బేతెస్థలో
యేసయ్య అద్భుతాలు
అద్భుతమైన ప్రార్థన మందిరములో
అద్భుతమైన
కార్యములు పొందుటకు చూడరండి
అందరికీ ఆహ్వానము
తిరుమలాకాలేజ్ ఎదురుగా, బేతెస్థ ప్రార్థన మందిరము, కాతేరు
వివరములకు : 9393 515757


Youth Gospel Crusade Pentecostal Church of God-Malakapalli, A.P.-534540, India
48th ANNUAL BELIEVERS REVIVAL CONVENTION
యూత్ గాస్పెల్ క్రూసేడ్ పెంతెకోస్తు దేవుని సంఘం
పాస్టర్. టి. ఎబినేజర్ శాస్త్రి గారు ఏలూరు
పాస్టర్. ఎమ్. మోజెస్ గారు హైదరాబాద్
పాస్టర్. ఎ. పరంజ్యోతి గారు దోసకాయలపల్లి
పాస్టర్. సిహెచ్. ఎస్. స్పర్జన్‌బాబు గారు మలకపల్లి
పెంతెకోస్తు
ఉజ్జీవ మహాసభలు
మలకపల్లి-534 340
రోడ్డు ప్రక్కన క్రైస్ట్ కమ్స్ కన్వెన్షన్ గ్రౌండ్‌లో
తాళ్ళపూడి మండలం, తూ॥గో॥జిల్లా
★ప్రథమ సభ 2025 ఫిబ్రవరి 18 మంగళవారం సా॥ 6.30 ని॥లకు ప్రారంభం.
★జాతి, మత, కుల డినామినేషన్ బేధము లేదు.
★దూర ప్రాంతముల నుండి వచ్చువారికి ఉచిత భోజన వసతి కలదు.
★ఈ సభలు విజయవంతముగా జరుగునట్లు మీ ప్రార్థనలు కోరుచున్నాము.
★మీ ప్రేమపూర్వక విరాళములు స్వీకరించబడును.
★క్రైస్ట్ కమ్స్ క్వయిర్ వారిచే ఆత్మీయ గీతములు వినిపించబడును.
ఎల్లరకు ఆహ్వానము
మిమ్మును ప్రేమతో ఆహ్వానించువారు
పెంతెకోస్తు సంఘములు, పెద్దలు, సంఘకాపరులు
పాస్టర్ సిహెచ్. జోసఫ్ స్పర్జన్ (కన్వీనర్), 9866130341
పాస్టర్. సిహెచ్. లాయిడ్ సామ్యూల్ జోసఫ్
పాస్టర్. పి. జాన్ వెంకట్రావు, పాస్టర్. బి. కాంతారావు
2025 ఫిబ్రవరి 18,19,20
మంగళ,బుధ,గురు
https://youtube.com/@pastorspurgeonbabu
S.Spurgeon Babu Chuttugalla
ప్రతిరోజు ఉదయం 10 గం॥లకు
మధ్యాహ్నం 1 గం॥కు
సాయంత్రం 6.30 ని॥లకు
మంగళవారం రాత్రి నుండి గురువారం రాత్రి వరకు

# ప్రభువు నందు నిద్రించిన శ్రీమతి డా॥జె.ప్రమీలా సెల్వరాజ్ గారు

**గుంటూరు :** గుంటూరు బైబిలు మిషను ప్రెసిడెంట్ రెవ.డా॥జె.శామ్యేల్ కిరణ్ గారి అమ్మగారు బైబిలు మిషను 7వ ప్రెసిడెంట్ రెవ.జె.జాన్ సెల్వరాజ్ గారి సతీమణి శ్రీమతి జె.ప్రమీలా సెల్వరాజ్ గారు 2025 ఫిబ్రవరి 3వ తేదిన ప్రభువు నందు నిద్రించారు. దేశవిదేశములలో ఆమె ప్రకటించిన వర్తమానములకు అనేక లక్షల మంది ప్రభువు మార్గములో నడిపించారు. 38 సంవత్సరముల నుండి స్త్రీల సభ కన్వీనర్‌గా వ్యవహరించి, అనేక మంది ప్రేమను పొందుకున్నారు. ఆమె మృతి పట్ల దేశవ్యాప్తముగా వున్న ప్రముఖ దైవజనులు, సేవకులు, నాయకులు, విశ్వాసులు తమ సంతాపములు తెలియజేసి వారు చేసిన ప్రభు పరిచర్యను కొనియాడారు.

శ్రీమతి డా.జె.ప్రమీలా సెల్వరాజ్ గారు 1947 అగస్టు 15న గుంటూరు జిల్లా రైల్ పేటలో జన్మించారు. ఆమె తల్లిదండ్రులు రామిశెట్టి పానకాలరావు, వీరమ్మ. ఎనిమిది మంది సంతానంలో రెండవ కుమార్తె. ఆమె, బైబిల్ మిషన్ 7వ అధ్యక్షులు అయిన రెవ.జె.జాన్ సెల్వరాజ్ గారిని వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు రెవ.జె.శామ్యేల్ కిరణ్ మరియు జె.మేరీ అనిలా జబకాంతి అనే ఇద్దరు సంతానం ఉన్నారు. శ్రీమతి డా.జె.ప్రమీలా సెల్వరాజ్ అమ్మగారు బైబిలు మిషను, గుంటూరు, బేతేలు గృహము ప్రధాన కేంద్రంగా దేశవ్యాప్తంగా అనేక మంది విశ్వాసుల ప్రేమలను పొంది, బైబిల్ మిషన్ యొక్క





స్త్రీల సభలను 38 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం సెప్టెంబరు నెలలో సమర్థవంతంగా నడిపారు. తన చిన్నతనంలోనే క్రైస్తవ భక్తి గీతాలను నేర్చుకొని, దేవుని సువార్త ప్రచారంలో పాల్గొన్నారు. ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు, తెలుగు క్రైస్తవ కీర్తనలు ఆలపించడంతోపాటు, సంగీత సహకారంతో తొలిగా క్యాసెట్లు రికార్డు చేశారు. ఆమె ఆలపించిన గీతాలు ఎంతోమందికి ఆత్మీయ శాంతిని అందించాయి. తన జీవితమంతా దేవునికి అంకితమిచ్చి, నిస్వార్థ సేవలు అందించారు.

## గమనిక

మహిమ శబ్దం పత్రికలో ప్రచురించిన యే ప్రకటనలు అయిన ఇతర పత్రికలలో ప్రచురించినచో మహిమ శబ్దం యాజమాన్యానికి ఎట్టి సంబంధము లేదు. మరియు మా పత్రికలో ప్రచురించే ప్రకటనలకు మహిమ శబ్దం యాజమాన్యానికి ఎట్టి సబంధం లేదు. ప్రకటనలకు పూర్తి బాధ్యులు ప్రకటనకర్తలు మాత్రమే. దయచేసి పాఠకులు గమనించగలరు.


మరనాత వచ్చుట మీది వంతు - ప్రార్థించుట మాది వంతు - స్వస్థపర్చుట ప్రభుని వంతు రేప్చర్
ఆయన (యేసు) నానావిధ రోగములచేత పిడింపబడిన అనేకులను స్వస్థపరచి, అనేకమైన దయ్యములను వెళ్ళగొట్టెను (మార్కు 1:34)
దేవుడు యం.దేవదాసు అయ్యగారికి బయలుపరచిన
బైబిలు మిషను స్వస్థిశాల
వేములూరు
స్వస్థి-శాలకు వచ్చుట వలన మేలు కలుగును
స్వస్థత ప్రార్థనా కూటము
ప్రతి శుక్రవారము ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు
ఏన్గెదీ మహిమ మందిరము, వేములూరు,
కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా
స్వస్థిశాల వ్యవస్థాపకులు రెవ.బి.షాలేము రాజు గారు B.Com జాయింట్ సెక్రెటరీ - బైబులుమిషను
అందరికీ ప్రేమ పూర్వక ఆహ్వానము
ప్రేమతో ఆహ్వానించువారు
రెవ.బి.పీటర్ ప్రభు సునాథ్ B.Sc., B.Min
సెల్ : 94945 77711

నీ మందిరంలో ఒక దినము గడుపుట వెయ్యి దినముల కంటే శ్రేష్ఠము - కీర్తనలు 84:10
Regd.No.51/2014
బేతేలు ప్రేయర్ మినిస్ట్రీస్
ESTD : 1997
ఈస్ట్‌రైల్వే స్టేషన్ రోడ్, బాలాజి పేట, మెయిన్ రోడ్, రాజమండ్రి
ఆదివారం ఆరాధన కార్యక్రమములు
ఉ॥ 8.30 ని॥ల నుండి ఉ॥ 10.30 ని॥ల వరకు (రాజవోలు)
ఉ॥ 10.30 ని॥ల నుండి 12.30 ని॥ల వరకు మరియు
సా॥ 6.30 ని॥ల నుండి రా॥ 8.30 ని॥ల వరకు (బాలాజీపేట)
ఉ॥ 10.30 ని॥ల నుండి మ॥ 12.30 ని॥ల వరకు (ఆల్కాట్ గార్డెన్)
ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 1.30 ని॥ల వరకు (సీతంపేట)
సా॥ 6.30 ని॥ల నుండి రా॥ 8.30 ని॥ల వరకు (శాటిలైట్ సిటీ, రాజీవ్ గృహకల్ప)
శుక్రవారం ప్రత్యేక ప్రార్థన కూటములు
ఉ॥ 10.30 ని॥ల నుండి మ॥ 12.30 ని॥ల వరకు (రాజవోలు)
ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు (బాలాజీ పేట)
ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు (ఆల్కాట్ గార్డెన్స్)
రా॥ 7.30 ని॥ల నుండి రా॥ 9 గం॥ల వరకు (సీతంపేట)
రా॥ 7 గం॥ల నుండి రా॥ 9 గం॥ల వరకు (శాటిలైట్ సిటీ, రాజీవ్ గృహకల్ప)
ప్రతి నెల 1వ తేదిన సాయంకాల స్తుతి ఆరాధన సా॥ 6.30 ని॥ల నుండి రా॥ 8.30 ని॥ల వరకు (బాలాజీపేట)
ప్రతి నెల 2వ, 4వ గురువారము సా॥ 6.30 ని॥లకు యవ్వనస్థుల ప్రత్యేక ఆరాధన
ప్రార్థన అవసరతల కొరకు 97044 58888 99591 87777 99490 55888
రెవ.కడవల రాజు గారు, శ్రీమతి లూధియమ్మ గారు
పాస్టర్ కడవల రాము గారు మ్యారేజ్ రిజిస్ట్రార్
Ramu Kadavala | Ludiya Raj | Ramu kadavala
పాస్టర్ కడవల మణికుమార్ గారు

క్రైస్తవ ప్రాథమిక పాఠములు
క్రైస్తవుడగు ప్రతి వ్యక్తి తప్పక నేర్చుకోవలసిన 24 పాఠములు
క్రైస్తవ ప్రాథమిక పాఠములు
BASIC LESSONS OF CHRISTIANITY
CHRISTIAN GROWTH PUBLICATIONS RAJAHMUNDRY
ఎస్.విజయప్రకాష్ సువార్తికులు
58-24-22, సంజీవయ్యనగర్, రాజమండ్రి - 5
సెల్: 93469 52065, 99631 26364
ఫోన్ పే & గూగుల్ పే : 70320 87752
బుక్స్ రిజిస్టర్ పోస్టులో పంపబడును

ధవళవర్ణుడు అపొస్తలిక్ చర్చ్
కన్నీటి ప్రార్థనలు | ఆత్మీయ గీతాలు
శక్తివంతమైన స్తుతి ఆరాధన | ఉన్నతమైన ఉపదేశం
ఆదివారం ఉ॥ 6 గం॥లకు ఆరాధన సుబ్బారావునగర్, క్వారీమార్కెట్, రాజమండ్రి
ఆదివారం ఉ॥ 8.30 ని॥లకు ఆరాధన బాలాజీపేట, బొమ్మూరు, రాజమండ్రి
ఆదివారం ఉ॥ 11.30 ని॥లకు ఆరాధన కడియం, కడియం మండలం
పాస్టర్ విజయబాబు సెల్ : 99129 17228

పావురస్వరం టి.వి. కార్యక్రమములు
శుభవార్త ఛానల్‌లో ప్రతి మంగళవారం ఉ॥ 7.30 ని॥లకు
నిరీక్షణ ఛానల్‌లో ప్రతి సోమవారం సా॥ 4.30 ని॥లకు
ప్రతి ఆదివారం ఉ॥ 10.30 గం॥ల నుండి 12.30 గం॥ల వరకు మొదటి ఆరాధన
ప్రతి ఆదివారం రాత్రి 7 గం॥ల నుండి 9.30 గం॥ల వరకు రెండవ ఆరాధన
ఎ.పి.ప్రేయర్‌టవర్‌లో ఆరాధన జరుగును. మీకు వీలు అయితే ఒక్కసారి రండి.
బ్రదర్ విశ్వం గారు,
పసువుల ఆసుపత్రి ఎదురుగా, కోర్లమ్మపేట, రాజమండ్రి, సెల్: 9848571523

నీ వాక్యము నా పాదములకు దీపము - కీర్తనలు 119:106
వర్డ్ విజన్ క్రిస్టియన్ బుక్ హౌస్
వివిధ భాషలలో బైబిళ్ళు, స్టడీ బైబిళ్ళు, వ్యాఖ్యానాలు,
చరిత్ర పుస్తకాలు, భక్తుల జీవిత చరిత్రలు,
పాటల పుస్తకాలు, గోడ వాక్యాలు,
గిఫ్ట్ ఆర్టికల్స్ మొదలగునవి అమ్మబడును
వర్డ్ విజన్ క్రిస్టియన్ బుక్ హౌస్
బైపాస్ రోడ్, రాజమండ్రి - 3, సెల్ : 99892 79403




# బైబిలు మిషను 87వ పండుగలు - రాజమండ్రి

2025 జనవరి 27,28,29 తేదీలలో శానిటోరియం, స్వస్థతశాలలో బైబిలు మిషను 87వ పండుగలు మహాఘనముగా దేవునికి మహిమకరముగా జరిగినవి. బైబిలు మిషను నాయకులు, ప్రెసిడెంట్ బిషప్ డా॥ఎన్.విజయరాజు గారు, వైస్ ప్రెసిడెంట్ రెవ.డా॥డి.షాలేము రాజు గారు, సెక్రెటరీ రెవ.డా॥పి.జె.సుధాకర్ గారు, జా॥సెక్రెటరీ రెవ.డి.సువర్ణరాజు గారు ఆధ్వర్యములో జరిగిన ఈ సభలలో విశ్వాసులు వేలాదిగా పాల్గొని దైవసందేశములు విని ఆత్మీయముగా బలపరచబడిరి. జనవరి 26వ తేది ఆదివారం ఆరాధనతో పాటు నాలుగుదినములు జరిగిన ఈ పండుగలలో సుమారు 50 వేల మంది పాల్గొని ఆశీర్వాద భోజనము అందుకున్నారు. శానిటోరియం ప్రాంతమంతా జనసంద్రముగా మారింది. స్వస్థతశాల చుట్టు టెంట్లు వేసి ఏర్పాటు చేసారు. శానిటోరియం లోపల వంటషెడ్లు వేసి భోజన ఏర్పాటు చేసారు. బిషప్ తల్లి ఉషారాణి గారి ఆధ్వర్యములో భోజన ఏర్పాటు జరుగగా కన్వీనర్స్ రెవ.డా॥ఎన్.సిమ్యోను సుదర్శన్,



# బైబిలు మిషను 87వ పండుగలలో జనప్రభంజనం



(1వ పేజీ తరువాయి)

మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకని యెడల ఒకడు ప్రేమ గలవారైన యెడల దీనిబట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను (యోహాను 13:34,35).

యేసుక్రీస్తు లాజరుతో సహోదర ప్రేమను కలిగి ఉన్నాడు. తన స్నేహితుడు అయిన లాజరును మృతులలో నుండి తిరిగి యేసు బ్రతికించాడు. బెతనీయ గ్రామంలోని లాజరు ఇంటికి యేసు వచ్చేసరికి లాజరు మరణించాడు. ఆ సందర్భంగా యేసు కన్నీళ్ళు పెట్టుకున్నాడు. తర్వాత లాజరును సమాధి నుండి సజీవంగా బ్రతికించాడు.

యేసు ఇంకను ఆ గ్రామములోనికి రాక, మార్త ఆయనను కలిసికొనిన చోటనే ఉండెను. గనుక యింటిలో మరియతో కూడ నుండి ఆమెను ఓదార్చుచుండిన యూదులు మరియ త్వరగా లేచి వెళ్లుట చూచి, ఆమె సమాధి యొద్ద ఏడ్చుటకు అక్కడికి వెళ్లుచున్నదనుకొని ఆమె వెంట వెళ్ళిరి. అంతట మరియ యేసు ఉన్న చోటికి వచ్చి, ఆయనను చూచి, ఆయన పాదముల మీద పడి ప్రభువా, నీవిక్కడ ఉండిన యెడల నా సహోదరుడు చావకుండుననెను. ఆమె ఏడ్చుటయు, ఆమెతో కూడ వచ్చిన యూదులు ఏడ్చుటయు యేసు చూచి కలవరపడి ఆత్మలో మూలుగుచు - అతనినెక్కడ నుంచితిరని అడుగగా... వారు - ప్రభువా, వచ్చి చూడుమని ఆయనతో చెప్పిరి. యేసు కన్నీళ్లు విడిచెను. కాబట్టి యూదులు - అతనిని ఏలాగు ప్రేమించెనో చూడుడని చెప్పుకొనిరి. వారిలో కొందరు - ఆ గ్రుడ్డివాని కన్నులు తెరచిన యీయన, యితనిని చావకుండ చేయలేడా అని చెప్పిరి (యోహాను 11:30-37).

ఫిలియో అనే పదం యొక్క మరొక ఆశక్తికరమైన ఉపయోగం యోహాను సువార్తలో యేసు పునరుత్థానం తర్వాత జరిగింది.

శుక్రవారం యేసు సిలువ వేయడానికి ముందు అనగా గురువారం జరిగిన సంఘటన. యేసు శిష్యులలో ఒకరైన పేతురు చివరి విందు సమయంలో ఏమి వచ్చినా తాను యేసును ఎప్పటికి తిరస్కరించనని లేదా విడిచిపెట్టనని ప్రగల్భాలు పలికాడు.

నిజానికి పేతురు తన శిష్యునిగా బంధింపబడకుండా ఉండేందుకు అదే రాత్రి యేసును మూడుసార్లు తిరస్కరించాడు. యేసు పునరుత్థానం తర్వాత పేతురు యేసుని మళ్ళీ కలుసుకున్నపుడు తన వైఫల్యాన్ని ఎదుర్కొనాల్సి వచ్చింది.

ఇక్కడ ఏమి జరిగింది మరియు ఈ వాక్యాలలో ప్రేమ అని అనువదింపబడిన గ్రీకు పదాలపై ప్రత్యేక శ్రద్ధ వహించండి.

యేసు మృతులలో నుండి లేచిన తరువాత శిష్యులకు ప్రత్యక్షమైనది ఇది మూడవసారి. వారు భోజనము చేసిన తరువాత యేసు సీమోను పేతురును చూచి యోహాను కుమారుడవైన సీమోను, వీరికంటె నీవు నన్ను ఎక్కువగా ప్రేమించుచున్నావా (AGAPI)? అని అడుగగా అతడు అవును ప్రభువా, నేను నిన్ను ప్రేమించుచున్నానని (PHILIO) నీవే యెరుగుదువని ఆయనతో చెప్పెను; యేసు నా గొఱ్ఱెపిల్లలను మేపుమని అతనితో చెప్పెను. మరల ఆయన యోహాను కుమారుడవైన సీమోనూ, నన్ను ప్రేమించుచున్నావా AGAPI? అని రెండవసారి అతనని అడుగగా అతడు అవును ప్రభువా, నేను నిన్ను ప్రేమించుచున్నానని PHILIO నీవే యెరుగుదువని ఆయనతో చెప్పెను; ఆయన నా గొఱ్ఱెలను కాయుమని చెప్పెను. మూడవ సారి ఆయన - యోహాను కుమారుడవైన సీమోనూ, నన్ను ప్రేమించుచున్నావా? (PHILIO) అని అతనిని అడిగెను. నన్ను ప్రేమించుచున్నావా అని మూడవ సారి తన్ను అడిగినందుకు పేతురు వ్యసనపడి ప్రభువా, నీవు సమస్తము ఎరిగినవాడవు, నిన్ను ప్రేమించుచున్నానని (PHILIO) నీవే యెరుగుదువని ఆయనతో చెప్పెను. యేసు నా గొఱ్ఱెలను మేపుము (యోహాను 21:14-18).

యోహాను 21:15 వచనంలో యేసు నీవు నన్ను ప్రేమించుచున్నావా? అని (అగాపే ప్రేమ) పేతురుతో అనగా నేను నిన్ను ప్రేమించుచున్నాను అని (ఫిలియో ప్రేమ) యేసుతో పేతురు చెప్పాడు. యోహాను 21:16లో మరలా యేసు నన్ను ప్రేమించుచున్నావా (అగాపే ప్రేమ) అని పేతురుతో అనగా, అవును ప్రభువా నేను నిన్ను ప్రేమించుచున్నాను (ఫిలియో ప్రేమ) అని పేతురు యేసుతో చెప్పెను.

యోహాను 21:17 లో 3వసారి యేసు నన్ను ప్రేమిస్తున్నావా (ఫిలియో ప్రేమ) అని పేతురును అడిగినపుడు నిన్ను ప్రేమిస్తున్నాను (ఫిలియో ప్రేమ)



# బైబిల్లోని నాలుగు రకాలైన ప్రేమలు

అని పేతురు చెప్పాడు.

గ్రీకు భాషలో ఈ వాక్యాలు చూసినట్లయితే యోహాను 21:16,17 వచనాలలో పేతురును యేసు ప్రశ్నించినపుడు అగాపే ప్రేమతో నన్ను ప్రేమిస్తున్నావా అని అడుగగా నిన్ను ఫిలియో ప్రేమతో ప్రేమిస్తున్నాను అని పేతురు సమాధానం ఇచ్చాడు. దేవుని వంటి ప్రేమ (అగాపే ప్రేమ) మనుష్యులు చూపలేరు కనుక ప్రభువు మూడవ సారి పేతురును ప్రశ్నించినపుడు ఫిలియో ప్రేమతో నన్ను ప్రేమిస్తున్నావా అని అడిగినపుడు పేతురు ఫిలియో ప్రేమతోనే నిన్ను ప్రేమిస్తున్నానని పేతురు యేసుతో చెప్పాడు.

ఈ సంభాషణ గ్రీకు భాషలో బైబిల్లో చూడవచ్చును. పేతురు అగాపే ప్రేమ (దేవుని ప్రేమ)తో ప్రేమించలేమని భావించి, ఫిలియో ప్రేమతో ప్రేమిస్తున్నానని పేతురు చెప్పాడు.

మూడు సార్లు తనని ప్రేమిస్తున్నావా? అని పేతురును యేసు అడిగాడు. ఈ సంభాషణ యేసు పునరుత్థానం తర్వాత జరిగింది. యేసు పేతురు యొక్క వైఫల్యాన్ని గుర్తుచేస్తున్నాడు. ఎందుకంటే కోడికూయక మునుపు యేసు అంటే ఎవరో తెలియదు అని 3 సార్లు పేతురు బొంకాడు. సిలువ వేయబడడానికి ముందు యేసును న్యాయసభకు తీసుకువెళ్తున్నపుడు పేతురు 3 సార్లు బొంకాడు. 3 సార్లు నన్ను ప్రేమిస్తున్నావా? అని యేసు అడిగినపుడు ఫిలియో ప్రేమతో నిన్ను ప్రేమిస్తున్నానని పేతురు అనుటలో యేసుతో తనకున్న సన్నిహిత స్నేహం బలమైన భావోద్వేగ సంబంధాన్ని పేతురు వ్యక్తపరిచాడు. ఒకసారి అబద్ధం ఆడి తప్పిపోయి తిరిగి ప్రభువుచే స్వీకరించబడ్డాడు గనుక అగాపే ప్రేమ చూపే సామర్థ్యం తనకు లేదు గనుక 3 సార్లు ఫిలియో ప్రేమతో నిన్ను ప్రేమిస్తున్నాను అని అనుటలో ఉన్న అర్థాన్ని మనం గ్రహింపవచ్చు.

**3. భార్య భర్తల మధ్య ప్రేమ (ఏరోస్ ప్రేమ) (శృంగార ప్రేమ) :**

భార్యాభర్తల మధ్య ప్రేమను ఏరోస్ ప్రేమ అంటారు. ఈ ప్రేమ భార్యాభర్తల మధ్య ఆరోగ్యకరమైన; లైంగిక ఆకర్షణను వివరిస్తుంది. కొత్తనిబంధనలో భార్యాభర్తల (ఎరోస్) మంచి ప్రేమకు ఉదాహరణగా అకుల, ప్రిస్కిల్ల జంటను చెప్పవచ్చు (అపొస్తులు 28).

**ప్రిస్కిల్లా (అపోస్తులుడైన పౌలుతో కలిసి పనిచేసిన అకుల భార్య) :**

ప్రిస్కిల్లాకు వేరే పేరు ప్రిస్కా. రోమ్ నుండి క్రైస్తవ్యంలోనికి మారిన యూదు మహిళ ప్రిస్కిల్ల. ఈమె తన భర్త అకులతో కలిసి ప్రస్తావించడుతుంది. వీరిరువురు గురించి అపో.కా. 18వ అధ్యాయంలో వ్రాయబడింది. యేసును గూర్చిన దేవుని ప్రణాళికను వారు విశ్వసించారు. చర్చ్ నాయకత్వంలో, దేవుని పరిచర్యలో పాల్గొన్నారు.

పౌలు పరిచర్య కోసం ఏథెన్స్ పట్టణం నుండి కొరింథీనకు వచ్చినపుడు పౌలుకు ఈ క్రైస్తవ జంట ప్రిస్కిల్ల అకులలు ఆశ్రయం ఇచ్చారు. వీరు యేసుక్రీస్తును విశ్వసించే ఒక అసాధారణ జంటగా స్ఫూర్తిదాయకంగా ఉన్నారు. ప్రభువును ప్రేమించే భార్యాభర్తలు క్రీస్తు ప్రేమ కలిగి ఒకరికొకరు సేవ చేసుకుంటారు అనడానికి వీరొక గొప్ప ఉదాహరణ. ప్రార్థించే కుటుంబం ఎల్లప్పుడూ కలిసే ఉంటుంది అనడానికి మరో ఉదాహరణ. ఈ క్రింది కారణాల వల్ల ప్రభువును ప్రేమించి, ఆయనను సేవించే విలక్షణమైన జంటగా వీరిని చెప్పవచ్చును.

1. వారిరువురు ధైర్యవంతులు, నిస్వార్థపరులు.
2. వారు ఆతిథ్యం ఇచ్చేవారు.
3. పరిస్థితులను అనుసరించి నడుచుకునేవారు.
4. వారిరువురు కలిసికట్టుగా పనిచేసేవారు.
5. వారిరువురు క్రైస్తవ పరిచర్యకు సమర్పణ కలిగిన జంట మరియు క్రీస్తు ప్రేమను గూర్చి ఇతరులకు చెప్పేవారు.
6. వారు అవిశ్వాసులతో ఎప్పుడు సహవాసం చేయరు.

అకుల ప్రిస్కిల్లలు ధైర్యవంతులు మరియు నిస్వార్థపరులు. వీరు ఇరువురు యేసు సేవకుడైన పౌలుకు ఆశ్రయం ఇచ్చారు. యూదులకు, గ్రీకులకు క్రీస్తు (మెస్సియ)ను గూర్చి ఒప్పించేందుకు ప్రతి సబాత్ రోజున పౌలు వారికి చెప్పేవాడు (అపొ.కా. 18:4). కాని వారు పౌలు బోధను వ్యతిరేకించి దూషించేవారు. (అపొ. కా. 18:6).

ఈ విధంగా అక్కడి యూదులు, గ్రీకులు వ్యతిరేకించిన పౌలుకు, ప్రిస్కిల్ల అకులలు ఆశ్రయం కల్పించేందుకు సాహసించారు. యేసుప్రభువు సేవకుడిని ఏ స్వార్థం లేకుండా ధైర్యంతో ఆశ్రయం ఇచ్చుట వలన తన కోసం ప్రాణాలు అర్పించడానికి సిద్ధపడ్డారని పౌలు వారికి వందనాలు తెలియజేశారు.

క్రీస్తు యేసు నందు నా జతపనివారైన ప్రిస్కిల్లకును, అకులకును నా వందనములు చెప్పుడి. వారు నా ప్రాణము కొరకు తమ ప్రాణములను ఇచ్చుటకైనను తెగించిరి మరియు వారి యింట ఉన్న సంఘమునకును వందనములు చెప్పుడి. నేను మాత్రము కాదు అన్యజనులలోని సంఘముల వారందరు వీరికి కృతజ్ఞులైయున్నారు (రోమా 16:3,4).

**4. దేవుని ప్రేమ / షరతులు లేని ప్రేమ (అగాపే ప్రేమ) :**

ఈ ప్రేమ అన్ని రకాల ప్రేమలలో అత్యున్నతమైనది. దైవిక ప్రేమ కాబట్టి అగాపే ప్రేమ పరిపూర్ణమైనది, స్వచ్ఛమైనది, షరతులు లేనిది. దేవుడు లోకమును ఎంతో ప్రేమించాడు గనుక తన ఏకైక కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాస ముంచువాడు నిత్యజీవం పొందుతాడని చెప్పియున్నాడు. ఇది అగాపే ప్రేమ.

దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16). తన పునరుత్థానం తర్వాత యేసు అపోస్తులుడైన పేతురును రెండుసార్లు అగాపే ప్రేమతో ప్రేమించుచున్నావా? అని యేసు అడిగాడు (యోహాను 21:15,16). యేసు ఫిలియో ప్రేమతో ప్రేమిస్తున్నావా? (యోహాను 21:17) అని పేతురుని అడిగాడు. అయితే పేతురు ఫిలియో ప్రేమతో ప్రేమిస్తున్నానని 3 సార్లు సమాధానం చెప్పాడు.

దేవునికి ఉన్నటువంటి ప్రేమ మానవులు ప్రదర్శించడం చాలా కష్టం. ఫిలియో ప్రేమకు ఈ ప్రేమ విరుద్ధంగా ఉంటుంది. ఈ ప్రేమ పరిస్థితులతో సంబంధం లేకుండా అవధులు లేని ప్రేమ షరతులు లేని ప్రేమగా ఉంటుంది.

ప్రియులారా, మనము ఒకనినొకడు ప్రేమింతము; ఏలయనగా ప్రేమ దేవుని మూలముగా కలుగుచున్నది; ప్రేమించు ప్రతివాడును దేవుని మూలముగా పుట్టినవాడై దేవుని ఎరుగును. దేవుడు ప్రేమాస్వరూపి, ప్రేమ లేని వాడు దేవుని ఎరుగడు. మనము ఆయన ద్వారా జీవించునట్లు, దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను; దీని వలన దేవుడు మనయందుంచిన ప్రేమ ప్రత్యక్షపరచబడెను. మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములకు ప్రాయశ్చితమైయుండుటకు తన కుమారుని పంపెను; ఇందులో ప్రేమయున్నది. ప్రియులారా; దేవుడు మనలను ఈలాగు ప్రేమింపగా మనమొకనినొకడు ప్రేమింపబద్ధులమై యున్నాము (1యోహాను 4:7-11). - **డా॥గుమ్మడి సామ్యూల్ మోజెస్**

# ఆశీర్వాదకరముగా జరిగిన కృతజ్ఞత సువార్త సభ









**రాజమండ్రి :** 2025 ఫిబ్రవరి 2వ తేది సా॥ 6 గం॥లకు రాజమండ్రి, అన్నపూర్ణమ్మపేటలో, వరలక్ష్మి ఇంటి దగ్గర కృతజ్ఞత సువార్త సభ ఆశీర్వాదకరముగా జరిగింది. ఈ సభలో రెవ.తీడరఘు అధ్యక్షులుగా వ్యవహరించారు. బైబిలు మిషను సెక్రెటరీ రెవ.ప్రశాంత్ కుమార్, దైవజనులు విజయబాబు, రెవ.బాబు దేవదాసులు వాక్యసందేశములు అందించారు. బ్రదర్ కరుణకుమార్ స్తుతిఆరాధనలో నడిపించారు. శ్రీమతి వరలక్ష్మి దేవుడు చేసిన మేలులు గూర్చి సాక్ష్యము తెలియజేసి దేవునిని మహిమపరిచారు. ఈ సభలో 300 మందికి ప్రేమ విందును ఏర్పాటు చేసారు.

మహిమ శబ్దం ఆధ్యాత్మిక వారపత్రిక E - PAPER కొరకు
మన వెబ్‌సైట్ QR CODE స్కాన్ చేసి చదువగలరు.

# ఆశీర్వాదకరముగా జరిగిన పెంతెకొస్తు క్రైస్తవ మహాసభలు





**మండపేట :** సోల్జర్స్ ఆఫ్ జీసస్ క్రైస్ట్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యములో 2025 జనవరి 23 నుండి 31 వరకు 9 రోజుల ప్రతి రోజు ఉ॥ 10 గం॥ల నుండి రాత్రి 10 గం॥ల వరకు మండపేట స్టేట్ బ్యాంక్ ప్రక్కన, కరాచి సెంటర్ నందు డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ బిషప్ డా॥డేనియేల్ పాల్ అధ్యక్షతన పెంతెకొస్తు క్రైస్తవ మహాసభలు దేవునికి మహిమకరముగా జరిగాయి. ఈ సభలలో ముఖ్య ప్రసంగీకులుగా బిషప్ డా॥కె.ప్రతాప్ సిన్హా, రెవ.డా॥మరియన్, బిషప్ డా॥ రాజ్ కుమార్, డా॥ ప్రీతీ జడ్సన్, డా॥ చార్లెస్ జాకబ్, బిషప్ డా॥మంగాచార్యులు, డా॥జోసఫ్ ప్రకాష్, బిషప్ డా॥శ్యామ్ జె.వేదాల, డా॥ఎనోష్ కుమార్, డా॥కిరణ్ పాల్, డా॥ఎ.ఆర్.పాల్సన్, డా॥జెబరాజ్, డా॥అరుణ్ కుమార్, డా॥శాంసన్ రాజు, డా॥నందమూర క్రిస్టర్, డా॥స్టాన్లీ థామస్ మరియు బ్రదర్ అనిల్ కుమార్, పాస్టర్ ప్రవీణ్ షారోన్‌లు తదితరులు 9 రోజులు ప్రత్యేక వాక్యసందేశం అందించారు. ప్రతి రోజు వచ్చిన వారందరికి భోజన సదుపాయములు కల్పించారు. ఈ సభలకన్వీనర్ స్థానిక సంఘకాపరి బిషప్ డా॥ డానియేల్ పాల్ మాట్లాడుతూ ఈ 9 రోజులు సభల అద్భుతముగా జరిగించిన దేవదేవునికి స్తోత్రములు చెల్లిస్తూ... దైవవందనములు అందించిన దైవజనులకు, పరిచర్య చేసిన పరిచారకులకు ప్రభువు పేరట వందనములు చెల్లించారు.

# పాస్టర్ ఉపేంద్ర పీటర్ గారిని పరామర్శించిన ఎఐసిసి

**పిఠాపురం :** కాకినాడ జిల్లా పిఠాపురం మండలం నాగులపల్లి గ్రామంలో దేవుని పరిచర్య చేస్తున్న దైవజనులు ఉపేంద్ర పీటర్ గారి యొక్క మందిరం ఇటీవల అగ్నికి ఆహుతి అవటం జరిగింది. దాని విషయంలో ఆ దైవ సేవకులను పరామర్శించి, ధైర్యపరిచి, సహకరించడానికి అసోసియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ తూర్పుగోదావరి జిల్లా కమిటీ అందరూ జిల్లా అధ్యక్షులు డా॥ గెల్లా రాజేష్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు బిషప్ ఎమ్.బాబు అప్పనజు, సెక్రెటరీ బ్రదర్ యు.ఇజ్రాయిల్, ట్రెజరర్ బ్రదర్ బుజ్జి బాబు, వైస్ ప్రెసిడెంట్ బ్రదర్ గుణ శామ్యూల్, జాయింట్ సెక్రెటరీ బ్రదర్ గాబ్రియేల్ మరియు బిషప్ ఫ్రాన్సిస్ 2025 ఫిబ్రవరి 1వ తేది శనివారం వారిని కలిసి పరామర్శించి నూతన వస్త్రాలు, దుప్పట్లు, కొంత సామాగ్రి, నగదు అందించి ధైర్యపరచి రావడం జరిగింది. అసోషియేషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ క్రిష్టియన్ కౌన్సిల్, తూర్పు



గోదావరి జిల్లా, గౌరవ అధ్యక్షులు బిషప్ మెంటే బాబు అప్పనజు, జిల్లా ప్రెసిడెంట్ రెవ.గెల్లా రాజేష్, జిల్లా సెక్రటరీ రెవ.యు.ఇశ్రాయేలు, జిల్లా ట్రెజరర్ రెవ.యం.బుజ్జి బాబు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రెవ.యం.గుణా సామ్యేల్, జిల్లా జాయింట్ సెక్రటరీ యస్.గాబ్రియేల్, బిషప్ కె.ఫ్రాన్సిస్ తదితర దైవజనులు పాల్గొన్నారు.



# ప్రార్థన అంశములు

**2025 ఫిబ్రవరి 7, శుక్రవారం :**

ఆంధ్రప్రదేశ్‌లో క్యాన్సర్ రోగుల కొరకు ప్రార్థించండి. పురుషులు 17,498 క్యాన్సర్ రోగులు ఉండగా మహిళలు 28,725 మంది రోగులు ఉన్నట్లు సర్వేలో తేలింది. ఈ వ్యాధి విజృంభించకుండా ఉండునట్లు, రోగుల స్వస్థత కొరకు ప్రార్థన చేయండి.

**2025 ఫిబ్రవరి 8, శనివారం :**

ఆంధ్రప్రదేశ్‌లోని అంధుల కొరకు ప్రార్థించండి. అంధులైన సోదర సోదరీమణులు విజయవాడలో 12 గంటల సేపు ప్రార్థిస్తున్నారు. మనము కూడా వారి ప్రార్థనలో సహకరించి వారి ఆదరణ కాపుదల భద్రత కొరకు ప్రార్థన చేద్దాం.

**2025 ఫిబ్రవరి 9, ఆదివారం :**

ఉత్తరప్రదేశ్‌లో మూసి వేయబడిన చర్చీలు 2025లో తెరవబడాలని విశ్వాసులలో నూతన ఉద్యమము రగిలి వారు మరల ప్రభువును ప్రార్థించాలని ప్రభువు కొరకు వారిలో బలమైన విశ్వాసము రావాలని ప్రార్థించండి.

**2025 ఫిబ్రవరి 10, సోమవారము :**

ఛత్తీస్‌ఘడ్‌లో యేసును తిరస్కరించమని క్రైస్తవులను ఒత్తిడి చేయుచున్న ప్రజలు మారుమనస్సు పొందాలని ప్రార్థన చేయండి. దేవుడు వారితో మాట్లాడాలని ప్రార్థించండి.

**2025 ఫిబ్రవరి 11, మంగళవారం :**

టిబెట్ కొరకు ప్రార్థించండి. టిబెట్లో సంభవించిన బలమైన భూకంపం వల్ల 53 మంది మరణించారు. మరియు పశ్చిమ చైనా ప్రాంతము, నేపాల్ సరిహద్దు ప్రాంతాలలో అనేకమంది చిక్కుకున్నారు. టిబెటియనులు సృష్టికర్తను తెలుసుకోవాలని, వారు ఆయన పాదాల వద్దకు వచ్చి తమ సొంత రక్షకునిగా ఆయనను అంగీకరించాలని దయతో ప్రార్థించండి.

**2025 ఫిబ్రవరి 12, బుధవారం :**

హర్యానాలో రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాల కొరకు ప్రార్థించండి. రోడ్డు నిబంధనలను విస్మరించి ప్రయాణిస్తున్న వారినిబట్టి హర్యానాలో రోడ్డు ప్రమాదాల మరణాలు ఎక్కువగుచున్నవి. కైతాన్ జిల్లాలో 602 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 332 మంది ప్రాణాలు కోల్పోయారు. 567 మంది గాయాల పాలయ్యారు. హర్యానా ప్రజలు రోడ్డు నిబంధనలు పాటించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని ప్రార్థించండి.

**2025 ఫిబ్రవరి 13 గురువారము :**

జమ్మూ కాశ్మీర్ ప్రజలు మంచు నుండి చలిగాలి నుండి రక్షింపబడాలని ప్రార్థించండి. విపరీతంగా కురుస్తున్న మంచు రోడ్లపై పేరుకుని పోయి ప్రయాణికులకు అంతరాయం కలిగిస్తుంది. శ్రీనగర్లో మెషిన్‌తో రోడ్లపై నుండి మంచును ప్రక్కకు తొలగించే పనులు చురుగ్గా జరుగుచున్నవి. ఇక్కడి ప్రజలు ప్రభువు నందు విశ్వాసం ఉంచాలని వీరి కొరకు ప్రార్థించండి.






పాస్టర్ జాన్‌వెస్లీ గారు | పాస్టర్ జయరాజు గారు | పాస్టర్ చార్లెస్ జాకబ్ గారు | పాస్టర్ జ్యోతిబాబు గారు
2025 ఫిబ్రవరి
09 | 10 | 11
ఆది, సోమ, మంళవారములు
ప్రతిరోజు ఉదయం 10.00 గం॥లకు
ప్రతిరోజు సాయంత్రం 6.30 ని॥లకు
SCAN FOR LOCATION
27వ వార్షిక
మరనాత
పరిశుద్ధ బైబిలు మిషను
మీరు అంతరంగ పురుషునియందు శక్తి గలవారగునట్లు.... ఎఫెసీ 3:15
రెండవ రాకడ సిద్ధపాటు సభలు
కుటుంబంగా రండి దైవ ఆశీర్వాదం పొందండి
అందరికి ఆహ్వానము
ఇందిరా కాలనీ గ్రౌండ్స్
రావులపాలెం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
పాస్టర్ జార్జ్‌బుష్ గారు
పాస్టర్ కరుణాకర్ గారు
సిస్టర్ కీర్తన & సిస్టర్ సంకీర్తన గార్లు
రావులపాలెం మరియు ఇతర మండలాల సేవకుల ప్రార్ధన సహకారముతో, అందరికి ఆశీర్వాదపు విందు కలదు
ప్రేమతో ఆహ్వానించువారు
దైవ॥ డా॥ ఎ.క్రాంతికుమార్ గారు
శ్రీమతి శాంతికుమారి గారు




వే టు హెవెన్ మినిస్ట్రీస్ నిర్వహించు
పరలోకపు సువార్త సమావేశాలు
2025 ఫిబ్రవరి
17,18,19,20
సోమవారం ఉ॥ 10 గం॥ నుండి
గురువారం మ॥ 2:00 గం॥ వరకు
రెవ.సిహెచ్.సమర్పణ రెడ్డి గారు
అపా.సుధాకర్ గారు
బి॥జాన్ లాజరస్ గారు
పా॥మాథ్యూస్ గారు
రెవ॥వర్గీస్ గారు
రెవ॥శాంతారావు గారు
రెవ॥పాలంగి మూర్తి గారు
సిహెచ్. సంతోష్ రెడ్డి గారు
సిహెచ్. దీవెన సంతోష్ గారు
స్థలం:
రామచంద్ర రైస్‌మిల్ గ్రౌండ్స్,
జెడ్ మేడపాడు
4 దినాలు వచ్చిన వారికి ప్రేమవిందు కలదు
రోగుల సమస్యల కొరకు ప్రత్యేక ప్రార్ధన చేయబడును. 9666824949, 9133132111


ఆదివారం
16
FEB 2025
@ 6 PM
యేసయ్య ఆశీర్వాద ప్రార్ధనా మందిరము
ప్రత్యేక ఆరాధన
# SUNDAY
HEALING SERVICE
వాక్య సందేశం:
బిషప్ డా డేనియల్ పాల్ గారు
అంతర్జాతీయ వర్తమానికులు, మండపేట
పరీక్షలు వ్రాసే విద్యార్థుల కొరకు ప్రత్యేకముగా
ప్రార్థనలు చేయబడును
ప్రేమతో ఆహ్వానించువారు
పాస్టర్. జి. శాంసన్ రాజు గారు
యేసయ్య ఆశీర్వాద ప్రార్ధనా మందిరము వ్యవస్థాపకులు
యేసయ్య ఆశీర్వాద ప్రార్ధనా మందిరము
మోరంపూడి, రాజమండ్రి
JOIN US ON
SAMSON RAJU G
YouTube
LIVE


శక్తిచేతనైనను బలము చేతనైనను కాక నా ఆత్మ చేతనే జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. జెకర్యా 4:7 |
నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను. ఫిలిప్పీ 4:13
38
యేసయ్య రక్షణ మందిరం-గోగివారిపేట వారు నిర్వహించు
యేసయ్య సువార్త సభలు
14 వ తేదీ
12 వ తేదీ
11 వ తేదీ
13 వ తేదీ
డా॥ జాన్ వెస్లీ గారు
సిస్టర్. బ్లెస్సీ వెస్లీ గారు
క్రైస్ వర్షిప్ సెంటర్, రాజమండ్రి
సిస్టర్. నిస్సీపాల్ గారు
రెవ. పాల్ ఇమ్మానుయేలు గారు
క్రైస్ టెంపుల్, విజయవాడ
2025 ఫిబ్రవరి
11 మంగళ, 12 బుధ, 13 గురు, 14 శుక్ర
ప్రతిరోజు రాత్రి 7గం|| ల నుండి....
అందరికీ ప్రతీ రోజూ ప్రేమవిందు
మారుతీ సెంటర్
కొత్తపేట
ప్రేమతో ఆహ్వానించువారు:
Watch Live on
S DAVID LIVINGSTONE
ప్రభు సేవలో
యేసయ్య రక్షణ మందిరం సంఘసభ్యులు మరియు సాల్వేషన్ యూత్ గోగివారి పేట
పాస్టర్. ఎస్. సాలొమోను రాజు
పాస్టర్. ఎస్. డేవిడ్ లివింగ్‌స్టన్
వివరములకై సంప్రదించండి : 9177725825, 9989243943, 9652612733, 7036272534
9701651292, 9121586292
Pay7674997138


శబ్దం
Mahima Sabdam E-Paper
www.mahimasabdam.com
SUBSCRIBE
...శబ్దము వచ్చిన తరువాత యేసు మాత్రమే అగపడెను - లూకా 9:36
MAHIMA SABDAM
TELUGU CHRISTIAN NEWS
Christian News - Magic Shows - Testimony's
Daily Bread - Special Stories - Children Song's
www.mahimasabdam.com
SUBSCRIBE NOW
MAHIMA SABDAM
YOUTUBE CHANNEL
YouTube







Edited, Printed & Published by G. Nageswara Rao, On behalf of Mahima Sabdham Imprints, 73-4-1, Narayanapuram, Rajahmundry. Cell : 93902 09376